క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించండి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గిరిజన శక్తి విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సాయంత్రం వారు తెయూ రిజిస్ట్రార్ యాదగిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు శ్రీనురాథోడ్ మాట్లాడుతూ.. లైబ్రరీలో నీటి సమస్య, వైఫై అంతరాయం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంజు నాయక్, శ్రీకాంత్, శేఖర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

సిరికొండ: మండలంలోని కొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం తహసీల్దార్ రవీందర్‌రావు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్న బియ్యం, సరుకులు, కూరగాయలతో పాటు భోజనాన్ని, పాఠశాల రికార్డులను పరిశీలించారు.

విద్యార్థినులకు అవగాహన



నిజామాబాద్ రూరల్: నగరంలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో సోమవారం విద్యార్థినులకు 'స్త్రీలు, బాలికలు–అవకాశాలు–రక్షణ' అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి స్రవంతి సమావేశంలో పాల్గొని, పలు అంశాలను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, జీఎం నాగేంద్ర, డైరెక్టర్ శ్రీధర్, చైర్మన్ శ్రీవిద్య, ఏజీఎం సతీష్ రెడ్డి, సౌజన్య పాల్గొన్నారు.

ప్రతినెల 5లోపు వేతనాలు ఇవ్వాలి



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5లోపు వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం జిల్లాకేంద్రంలోని బల్దియా కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. నాయకులు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలన్నారు. నాయకులు నర్సింగరావు, నర్సయ్య, ఎస్ రాజు, చిన్ను బాయ్, వడ్డెమ్మ, రాజేందర్ పాల్గొన్నారు.

పేదలకు రూ.10లక్షలు ఇవ్వాలి



నిజామాబాద్ సిటీ: ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి రూ.10లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో సోమవార నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పెద్ది వెంకట్రాములు, గోళం లక్ష్మి, గోవర్ధన్, లక్ష్మీ నరసయ్య, చంద్రకాంత్, నర్ర కళ, నర్ర లావణ్యలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ అర్బన్: నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం బహుజన టీచర్స్ ఫెడరేషన్(బీటీఎఫ్) క్యాలెండర్‌ను డీఈవో అశోక్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలు, స్వామినాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, బియ్యా సాగర్, ప్రభాకర్, ప్రకాష్ పవార్, సయ్యద్ యూసుఫ్, గోపాల్, ఖాద్రిసాబ్, యాకూబ్ అలీ, శ్రీనివాస్, కేశయ నాయక్, దిలీప్ సింగ్, అరుణ్ కుమార్ ఉన్నారు.

11 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

నిజామాబాద్ అర్బన్: ఈనెల 11నుంచి 17వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బల్దియా సమావేశం జరిగేనా?

- మూడు నెలలకోసారి నిర్వహించడం ఆనవాయితీ
- ఆగస్టులో జరిగిన సమావేశం.. మళ్లీ ఊసెత్తని అధికారులు
- ఈనెల 26తో ముగియనున్న కార్పొరేటర్ల పదవీ కాలం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం కోసం కార్పొరేటర్లు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. వాస్తవంగా ప్రతి 3 నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. కానీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి ఆరు నెలలు దాటిపోతోంది. ఈనెలలో కార్పొరేటర్ల పదవీకాలం ముగియనుండటంతో చివరి సమావేశంలోనైనా సమస్యలపై చర్చించాలని వారు ఉవ్విళ్లూరుతున్నారు. కానీ సమావేశం ఏర్పాటుపై అధికారులు ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఐదు నెలలు గడుస్తున్నా..

నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనలు, ముఖ్యమైన అంశాలకు సంబంధించి జనరల్‌బాడీలో చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే కౌన్సిల్ సమావేశం నిర్వహించడంలో అధికారులు మాత్రం దృష్టిసారించడం లేదు. గతేడాది జూన్ లో సాధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రముఖ నేత దివంగత ధర్మపురి శ్రీనివాస్ విగ్రహ ఏర్పాటుకోసం మళ్లీ ఆగస్టులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అదే ఆఖరు సమావేశం. మళ్లీ ఇప్పటి వరకు కౌన్సిల్ సమావేశం నిర్వహించలేదు.

నిధుల కోసం ఎదురుచూపులు..

నిజామాబాద్ కార్పొరేషన్‌లో సరిపడా నిధులు లేవు. ప్రత్యేక నిధులు కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఎన్నోసార్లు ముఖ్యమంత్రికి లేఖలు రాశారు. అయితే ఈనెల మొదటివారంలో రాష్ట్ర ప్రభుత్వం బల్దియాకు రూ.60 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ నిధులు వస్తే డివిజన్‌ను కోటి రూపాయలు చొప్పున కేటాయిస్తారు. వాటితో ఆయా డివిజన్‌లలో ఏఏ పనులు చేయాలి అనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. తాము పదవిలో ఉన్నప్పుడు నిధులు కేటాయిస్తే ఆ క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవచ్చని కార్పొరేటర్లు చూస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమృత్–2 పథకం కింద రూ.460 కోట్ల నిధులు మంజూరుచేసింది. వాటిపై చర్చ జరగాల్సి ఉంది.

మారిన రాజకీయ సమీకరణాలు..

నిజామాబాద్ కార్పొరేషన్‌లో గతంలో అర్బన్ ఎమ్మెల్యే, నగర మేయర్‌తోపాటు కార్పొరేటర్లు కూడా బీఆర్ఎస్‌కు ఎక్కువ సంఖ్యలో ఉండేవారు. సాధారణ ఎన్నికల్లో అర్బన్‌లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిచారు. కాంగ్రెస్‌కు ఒకే కార్పొరేటర్ ఉన్నారు. దీంతో అటు మేయర్ గానీ, ఇటు అర్బన్ ఎమ్మెల్యేగాని కౌన్సిల్ సమావేశంపై పెద్దగా దృష్టిపెట్టడం లేదు. ఇప్పటికైనా జిల్లా ప్రతినిధులు స్పందించి సమావేశం నిర్వహించేలా చూడాలని కార్పొరేటర్లు కోరుతున్నారు.

ఈనెలలోనే నిర్వహిస్తాం

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈ నెలలోనే నిర్వహిస్తాం. పండుగ తర్వాత నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. చర్చించే అంశాలపై ప్రతి విభాగం నుంచి నివేదికలు తెప్పిస్తున్నా.

–దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

చివరి సమావేశం ఎప్పుడో

మా పదవికాలం ఈనెలతో ముగియనుంది. చివరి కౌన్సిల్ సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో అధికారులు చెప్పడం లేదు. మా డివిజన్‌లో ఎన్నో సమస్యలున్నాయి. వాటిని చర్చించాల్సిన అవసరం ఉంది.

–గడుగు రోహిత్, కాంగ్రెస్ కార్పొరేటర్

నిధులు కేటాయించాలి

డివిజన్ల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికైనా చివరిసారి ప్రతి డివిజన్‌కు సరిపడా నిధులు కేటాయించాలి. కమిషనర్ అయినా వెంటనే స్పందించి జనరల్ బాడీ నిర్వహించాలి.

–న్యాలం రాజు, బీజేపీ కార్పొరేటర్

అధికారులతో మాట్లాడుతున్నాం..

మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం తప్పకుండా ఉంటుంది. అర్బన్ ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి తేదీ నిర్ణయిస్తాం. చివరి సమావేశానికి పూర్తి నివేదిక కూడా సిద్ధం చేసే పనిలో అధికారులు ఉన్నారు.

–దండు నీతుకిరణ్, మేయర్

సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నగరంలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ప్రకటించడంపై సోమవారం జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నేతలు క్షీరాభిషేకం చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు



నిజామాబాద్ నాగారం: అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మాల మహానాడు ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో నగరంలోని మాల మహానాడు ప్రతినిధులను సోమవారం 4వ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్

ఆర్మూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23శాతం ఉన్న రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన మాటను నెరవేర్చాలని జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు యమాద్రి భాస్కర్ అన్నారు. ఆర్మూర్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు. బీసీ కులగణన జరిగి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు నివేదిక అందజేయలేదన్నారు. బీసీలు 100శాతం ఉంటే అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చామన్నారు. ఇప్పటికై ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అలాగే మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అంజేస్తామన్నారు. నాయకులు సుదర్శన్, యాదగిరి, ఆకుల శీను, మందుల బాలు, విగ్నేష్, గంగోని వినోద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి సిరిగంధం మక్కయ్య డిమాండ్ చేశారు. పోతంగల్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలను నిర్లక్ష్యం చేస్తే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంయి ఉద్యమం చేపట్టి న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

10న రేషన్ బియ్యం వేలం

వేల్పూర్: సీజ్ చేసిన 1470.20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఈనెల 10వ తేదీన తహసీల్ కార్యాలయం ఆవరణలో వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు నిర్దేశిత రుసుమును డీడీ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

దీపాదాస్ మున్షీకి ఘన స్వాగతం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మామిడిపల్లి వద్ద టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి ఆర్మూర్ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. నిర్మల్ జిల్లాకు వెళ్తున్న వారికి నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, అయ్యప్ప శ్రీనివాస్, పవన్ పండిత్ ఉన్నారు.

సంక్షిప్తం

ఉచిత దంత వైద్యశిబిరం



నిజామాబాద్ నాగారం: నగరంలోని సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం శ్రీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యుడు శ్రీనునాయక్ సీనియర్ సిటిజన్లకు, వారి కుటుంబ సభ్యులకు దంతపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. శైలేంద్ర (టోని), రాకేష్ చంద్ర, మున్నా ప్రసాద్, జ్ఞాన్ సుదీర్, మధుసూదన్, పీటర్ డేవిడ్ బర్నబాస్ ఉన్నారు

నుడా చైర్మన్‌ను కలిసిన అధ్యాపకులు



నిజామాబాద్ సిటీ: నగరంలోని నుడా కార్యాలయంలో చైర్మన్ కేశవేణును సోమవారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్‌ను సన్మానించిన అనంతరం కాలేజీలోని అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రిన్సిపల్ రాంమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఫీక్, దండు స్వామి ఉన్నారు.

మాధవరావుకు ఘన నివాళి



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట లోగల ప్రముఖ సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు నివాసంలో ఆయన చిత్రపటానికి ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. సంఘ ప్రతినిధులు అరుణ, సుప్రియ, అరుణరేఖ, స్వప్న, లక్ష్మి పాల్గొన్నారు.

బుద్ధిరాజ్‌కు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బహుజన సాహిత్య అకాడమి ప్రత్యేక కార్యక్రమంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్‌కు 'అంబేడ్కర్ జాతీయ అవార్డు' అందుకున్నారు. ఈసందర్భంగా సోమవారం ఆయనను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. జిల్లాలో గోసంగి సమాజ సేవా విభాగం, ఉద్యోగుల సంక్షేమ సంఘం, యువజన సంఘం, మహిళా విభాగం, విద్య ట్రస్ట్ ద్వారా సేవలందజేయడానికి చేసిన కృషి ఫలితమే ఈ అవార్డు అని బుద్ధిరాజ్ అన్నారు.

మూడో కల్లు డిపో తెరిపించాలి

ఖలీల్‌వాడి: నగరంలోని మూడో కల్లు డిపోను తెరిపించాలని గీతాకార్మికులు ఎక్సైజ్ సూపరిండెంట్ ఆఫీస్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యను పరిష్కరించేందుకు కార్యాలయంకు వెంటనే ఈఎస్ రావాలని డిమాండ్ చేశారు. నాయకుఉలు స్వామి గౌడ్, జయసింహ గౌడ్, సుమన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

మంచిప్పలో క్రీడాకారులకు సన్మానం



మోపాల్: రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీల్లో మండలంలోని మంచిప్ప క్రీడాకారులు ప్రతిభ చూపారు. ఈసందర్భంగా సోమవారం వీడీసీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడాకారులు రోజా, సోనియా, సాతిండియా రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన షేక్ నేహను సన్మానించారు. వీడీసీ అధ్యక్షుడు వెంకట్రాం నాయక్, యూత్ అధ్యక్షుడు నాయుడు సాయిరాం పాల్గొన్నారు.

కమీషన్ ఏజెంట్ల కార్యవర్గానికి..

సుభాష్‌నగర్: నగరంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమీషన్ ఏజెంట్ల నూతన కార్యవర్గాన్ని దడువాయి యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. దడువాయి యూనియన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి రవీందర్ గౌడ్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్, కోశాధికారి ఉమేష్, జీవి పవన్, కరిపె గణేష్, మల్లేష్ ఉన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



గుండారంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ కిరణ్‌కుమార్



మోపాల్‌లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై యాదగిరి గౌడ్

నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) కిరణ్ కుమార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని గుండారం జెడ్పీహెచ్‌ఎస్‌లో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. హెచ్‌ఎం అమర్నాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోపాల్‌లో..

మోపాల్: మండలకేంద్రంలో సోమవారం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్‌ఐ యాదగిరి గౌడ్ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎస్‌ఐలు, పీసీలు, వాహనదారులు ఉన్నారు.



కొండూర్‌లో మాట్లాడుతున్న ఎస్సై రామ్

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్సై రామ్ అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, వాహనాలపై మితిమీరిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



తాళ్లు కట్టుకొని నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్: జిల్లాకేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 31వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా ఉద్యోగులు చేతులకు తాళ్లు కట్టుకొని, బానిస సంకెళ్లు తెంచమంటూ నినాదాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. విజయ్, ప్రసాద్, అంబదాసరావు, అంజయ్య, రాజు, విద్యాసాగర్, నాగేష్‌గౌడ్, సంతోష్, అప్సర్, గంగాధర్, పాల్గొన్నారు.

టెక్నాలజీపై అవగాహన ఉండాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థి దశ నుంచే టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలల జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి సూచించారు. మండలంలోని కంజర్ శివారులోగల గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం సోహెమ్ అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా సోహెమ్ డైరెక్టర్ కొమరగిరి సహదేవ్ మాట్లాడుతూ.. భారతదేశమంతా టెక్నాలజీ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులకు క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్‌కు ఎంపిక చేశామని టీమ్ మెంబర్ వర్షిత్ తెలిపారు. ప్రిన్సిపాల్ విజయలలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండలకేంద్రాల్లో ఓబీసీ మోర్చా నిరసనలు

సుభాష్‌నగర్: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరసన కార్యక్రమాలకు బీసీలు పెద్దసంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ అనుసరిస్తున్న బీసీ వ్యతిరేక చర్యలను ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రభుత్వం హామీలను నెరవేర్చకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేసి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,400	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	73,260		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్(తెలుగు)-10.25,1.20, 10.30 మార్కో(తెలుగు)-4.15 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-1.20 పుష్ప-2(తెలుగు)-3.50 మార్కో(తెలుగు)-7.45,10.35
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30 పుష్ప-2(తెలుగు)-1.10, 9.55

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.20,2.45 మార్కో(తెలుగు)-7.10 ముఫాసా(3డీ ఇంగ్లిష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	మార్కో(తెలుగు)- 11.05 పుష్ప-2(హిందీ)-2.10 పుష్ప-2(తెలుగు)-6.15 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55 క్రావెన్ ది హంటర్(ఇంగ్లిష్)-5.00 మార్కో(తెలుగు)-1.55, 10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మ్యాక్స్(తెలుగు)-2.00,9.00 క్రావెన్ ది హంటర్- 11.00,6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)